సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ఎస్ మార్గ్ .బి ., ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

తేదీ: ఏప్రిల్ 30, 2021

**బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949, సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35A క్రింద నిర్దేశాలు- ది కపోల్ సహకార బ్యాంకు లిమిటెడ్, ముంబై, మహారాష్ట్ర - కాలపరిమితి పొడిగింపు**

భారతీయ రిజర్వు బ్యాంకు మే 30, 2017 నాటి ఆదేశం DCBS.CO.BSD-I/D-9/12.22.111/2016-17 ద్వారా ది కపోల్ సహకార బ్యాంకు లిమిటెడ్, ముంబై, మహారాష్ట్ర ను మే 30, 2017 పని వేళల ముగింపు నుండి ఆరు మాసాలపాటు నిర్దేశాల క్రింద ఉంచింది. ఆ నిర్దేశాల గడువు, తదుపరి ఆదేశాల ద్వారా ఎప్పటికప్పుడు పొడిగించబడుతూ, చివరిసారి ఏప్రిల్ 30, 2021 వరకు పొడిగించబడినది.

2. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించేది) సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35A (1) క్రింద ఇచ్చిన అధికారాలను వినియోగించుకొని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, పైన ఉటంకించిన ఆదేశాలు అక్టోబర్ 31, 2021 తేదీవరకు, ఏప్రిల్ 29, 2021 తేదీ నాటి తమ ఆదేశం DOR.MON/D-7/12.22.111/2021-22 ద్వారా సమీక్షకు లోబడి, అమలులో ఉంటాయని భారతీయ రిజర్వు బ్యాంకు తెలియజేస్తుంది.

3. పైన సూచించిన ఆదేశాల యొక్క ఇతర నిబంధనలు మరియు షరతులు మారవు. నిర్దేశాల కాల పరిమితి పొడిగింపును సూచించే ఏప్రిల్ 29, 2021 తేదీ నాటి ఆదేశం యొక్క నకలు, బ్యాంకు ప్రాంగణంలో ప్రజా వీక్షణార్థం ప్రదర్శించబడినది.

4. పైన పేర్కొన్న నిర్దేశాల పొడిగింపు మరియు/లేదా సవరణలు బ్యాంకు యొక్క ఆర్థిక స్థితిలో గణనీయమైన మారుగుదల పట్ల భారతీయ రిజర్వ బ్యాంకు సంతృప్తికరంగా ఉందని భావించరాదు.

**(యోగేష్ దయాళ్)**

**పత్రికా ప్రకటన: 2021-2022/146**

చీఫ్ జనరల్ మేనేజర్